ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా
రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 2 | సంచిక: 247 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 13 డిసెంబర్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# వన్ నేషన్ వన్ ఎలక్షన్

## జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం
## పార్లమెంట్‌లో బిల్లు పెట్టేందుకు సిద్ధమైన కేంద్రం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం):** జమిలి ఎన్నికలకు కేంద్ర కేబినెట్ ఆమోదం లభించింది. ఈ మేరకు పార్లమెంట్‌లో వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లు పెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. గతంలోనే జమిలి ఎన్నికలకు సంబంధించి కోవింద్ కమిటీ సిఫార్సులకు కేబినెట్ ఆమోద్రముద్ర వేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కొనసాగుతున్న పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లోనే జమిలి ఎన్నికల బిల్లు ప్రవేశపెట్టే అవకాశం ఉంది. జమిలి దిశగా కేంద్రం తీవ్రంగా కసరత్తు చేస్తున్న విషయం తెలిసిందే. కేంద్ర ప్రభుత్వం జమిలికే మొగ్గు చూపుతుండడంతో దీనికోసం ఉన్న అడ్డంకులన్నీ తొలగించుకునేందుకు రెడీ అవుతోంది. పార్లమెంట్ పంచాయితీ ఎన్నికలు అన్నీ ఒకేసారి నిర్వహించేందుకు సమాయత్తం చేస్తోంది. మొత్తం రెండు దశల్లో ఈ ఎన్నికలు జరగనున్నాయి. తొలి దశలో పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు.. అవిపూర్తైన వందరోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు జరుగుతాయి. దీనికోసం దేశవ్యాప్తంగా ఒకే ఓటరు జాబితాను ఉపయోగించబోతున్నారు. జమిలి ఎన్నికలు.. అంటే.. వన్‌నేషన్, వన్ ఎలక్షన్. దేశానికి ఒక్కసారే ఎన్నికలు.. మిగిలిన ఐదేళ్లూ పరిపాలనపై దృష్టిపెట్టాలన్న దృక్పథంతో జమిలిని తెరపైకి తీసుకొచ్చారు. 1952లో తొలి సాధారణ ఎన్నికల నుంచి 1967 వరకు లోక్‌సభకు, రాష్ట్రాల అసెంబ్లీలకు చాలావరకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. అయితే తర్వాతి కాలంలో సుస్థిర ప్రభుత్వాలు ఏర్పడకపోవడం, గడువుకు ముందే పలు రాష్ట్రాల శాసనసభలను బర్తరఫ్ చేయడం వంటి కారణాలతో జమిలి ఎన్నికలు పట్టాలు తప్పాయి. దీంతో లోక్‌సభ, అసెంబ్లీలకు వేర్వేరుగా ఎన్నికలు జరపడం మొదలైంది. జమిలి ఎన్నికలు జరగాలంటే దాదాపు 18 రాజ్యాంగ సవరణలు, ప్రజా ప్రాతినిధ్య చట్టంలో మార్పులు చేయాల్సిన అవసరం ఉన్నదని కోవింద్ కమిటీ చెప్పింది. ముఖ్యంగా రాజ్యాంగంలోని ఆర్టికల్ 356, ఆర్టికల్ 324, ఆర్టికల్ 83(2), ఆర్టికల్ 172(1), ఆర్టికల్ 83కు సంబంధించి పలు సవరణలు అవసరమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.జమిలి ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ సవరణలతో కూడిన బిల్లును పార్లమెంట్ ఉభయ సభలు కనీసం 67 శాతం సానుకూల ఓట్లతో ఆమోదించాల్సి ఉంటుంది. అంతేకాకుండా.. ఎన్నికల అంశం ఉమ్మడి జాబితాలో ఉన్న నేపథ్యంలో ఈ బిల్లుకు దేశంలోని కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీల ..మిగతా 2లో



## సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!

### ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్
### ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
### రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చ
### క్యాబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం

**న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం ..మిగతా 2లో

సీఎం రేవంత్ రెడ్డి
## ఢిల్లీ పర్యటన

### పలువురు కేంద్రమంత్రులతో భేటీ
### కేంద్రమంత్రి కిషన్ రెడ్డితో సీఎం భేటీ
### రాహుల్ గాంధీతో భేటీ అయ్యే అవకాశం



**న్యూఢిల్లీ, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం):** సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన పలువురు కేంద్రమంత్రులను కలిశారు. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డితో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కూడా రేవంత్ రెడ్డి కలిశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో పాటు సీనియర్ నేతలను కూడా ఆయన కలిసే అవకాశం ఉంది. పీసీసీ కార్యవర్గం ఎంపిక, మంత్రివర్గ విస్తరణ అంశాలపై ..మిగతా 2లో

### జైలులో గుండెపోటుకు గురయిన
## లగచర్ల రైతు

### బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు
### తెలంగాణ పోలీసులు మరో దారుణం
### ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ
### ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం
### ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక



2

### ధరణి పోర్టల్ సేవలు
## తాత్కాలికంగా నిలిపివేత

### డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా నిలుపుదల
### డిసెంబర్ 16 వరకు సేవలకు అంతరాయం.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



**హైదరాబాద్, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం):** ధరణి పోర్టల్ సేవలకు సంబంధించి తెలంగాణ సర్కార్ కీలక అప్డేట్ ఇచ్చింది. డిసెంబర్ 16వ తేదీ వరకు పోర్టల్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో ఉండవని ఓ ప్రకటనలో పేర్కొంది. డేటాబేస్ వెర్షన్ అప్ గ్రేడ్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. 16వ తేదీ ఉదయం వరకు అప్ గ్రేడ్ ప్రక్రియ ముగిసే అవకాశం ఉంటుందని వివరించింది. ధరణి పోర్టల్ బాధ్యతలను కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్ఐసీకి అప్పగించిన సంగతి తెలిసిందే. ఇదే విషయంపై ఇటీవలే మీడియాతో మాట్లాడిన మంత్రి ..మిగతా 2లో

## ఛత్తీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్

### 12మంది మావోయిస్టులు మృతి



**బస్తర్, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం):** ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణపూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు. గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురుకాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతెవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. మావోయిస్టులు, పోలీసులకు మధ్య ..మిగతా 2లో

# ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పంటల అభివృద్ధికి కృషి చేయాలి: డాక్టర్ జి చిన్నారెడ్డి

బుద్వేల్, డిసెంబరు12(ప్రభాత ఉదయం): వాతావరణం మార్పుల కనుగుణంగా పంటలలో సోకే చీడపీడల నివారణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వినియోగించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు డాక్టర్ జి. చిన్నా రెడ్డి శాస్త్రవేత్తలకు పిలుపునిచ్చారు. "రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ప్లాంట్ పాథాలజీ అండ్ ఇన్నోవేటివ్ అప్రోచెస్ ఇన్ ప్లాంట్ డిసీజ్ మేనేజ్ మెంట్(రాపిడ్)" అన్న అంశంపై రెండు రోజులపాటు నిర్వహిస్తోన్న జాతీయ సదస్సు ప్రారంభోత్సవానికి ఆయన గురువారం ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో రెండు రోజులపాటు జరగనున్న ఈ సదస్సును ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఫైటో పాథలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్), దక్కన్ సొసైటీ ఆఫ్ ప్లాంట్ ఫాథాలజీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ సందర్భంగా డాక్టర్ జి చిన్నారెడ్డి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానమైన కృత్రిమమేధ, మిషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక టెక్నాలజీలను సస్యరక్షణలో వినియోగించుకోవాలని సూచించారు. ఆహార మరియు పోషణ, భద్రత కల్పించడంలోనూ వ్యవసాయ శాస్త్రవేత్తలు తమ వంతు కృషి జరపాలన్నారు. ప్లాంట్ పాథాలజిస్ట్ లే మొక్కల డాక్టర్లని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెంలోని డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ కె. గోపాల్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ దండ రాజి రెడ్డి, గుంటూరు లాం లోని ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి ప్రసంగించారు.



వ్యవసాయ విశ్వవిద్యాలయం లో రెండు రోజుల పాటు జరుగనున్న జాతీయ సదస్సు లో పాల్గొని బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి

పంటకోత అనంతర నష్టాలను తగ్గించడంపై ప్లాంట్ పాథాలజీ శాస్త్రవేత్తలు దృష్టి నిలపాలని కొండా లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ రాజిరెడ్డి సూచించారు. మల్టీ డిసిప్లినరీ అప్రోచ్ ప్రస్తుత అవసరమని ఆయన చెప్పారు. పర్యావరణ సమతుల్యతలు పాటించాలన్నారు. ప్లాంట్ పాథాలజీ రంగం మరింత ఆధునికతను సంతరించుకోవాల్సిన అవసరం ఉందని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ శారదా జయలక్ష్మి అన్నారు. వివిధ పంటలను సోకే రోగాల నిర్ధారణ, నివారణకు కూడా రిమోట్ సెన్సింగ్ అధ్యయనం ఎంతో అవసరమని ఆమె తెలిపారు. పలు విభాగాలకు చెందిన శాస్త్రవేత్తలు అందరూ కలిసి



సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ జి చిన్నారెడ్డి

పనిచేయడం వల్ల సస్యరక్షణలో మెరుగైన ఫలితాలు సాధించగలమని డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ కె. గోపాల్ అభిప్రాయపడ్డారు. అంతకుముందు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్ ఆఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జె. సత్యనారాయణ ప్రసంగించారు. ప్లాంట్ పాథాలజీ రంగంలో చేపట్టాల్సిన పరిశోధనలు వాటి అవసరాలను వివరించారు. ఈ రెండు రోజుల సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశాలను, చేపట్టనున్న ప్రధాన చర్చల గురించిన నివేదికను ఇండియన్ ఫైటో ప్లాంట్ ఫాథాలాజికల్ సొసైటీ (సెంట్రల్ జోన్) అధ్యక్షుడు డాక్టర్ విద్యాసాగర్ వివరించారు. డాక్టర్ జి. రాజేష్ వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సుమారు 150 మంది ప్లాంట్ పాథాలజీ విభాగం శాస్త్రవేత్తలు, పీజీ, పీహెచ్ డీ విద్యార్థులు, వ్యవసాయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



ప్రేమావతిపేట్‌లో జరిగిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి

## విభూతి సంజీవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్ప మహా పడిపూజ కార్యక్రమం

బుద్వేల్,డిసెంబరు12(ప్రభాత ఉదయం): ప్రేమావతిపేట్ లో గురువారం జరిగిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో మైలార్ దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పూజలు చేశారు. పద్మశాలి పురం కు చెందిన విభూతి సంజీవయ్య గురుస్వామి ఆధ్వర్యంలో ఈ మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. పూజా కార్యక్రమాలను డి సత్యనారాయణ గురుస్వామి దగ్గరుండి నిర్వహించారు . ఈ సందర్భంగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భక్తి మార్గంలో నడుచుకోవాలన్నారు. అయ్యప్ప స్వాములు నిష్ట కలిగి పూజల్లో పాల్గొనడం సంతోషకరమన్నారు. శ్రీ పాండురంగ స్వామి దేవాలయంలో ప్రతి ఏటా అయ్యప్ప మాలలు ధరించిన స్వాములు ఉండి పూజలు చేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. కార్యక్రమంలో ఏపీ చారి , ప్రేమ్ సాగర్ గురుస్వామి, ప్రవీణ్ గురుస్వామి , శ్రీకాంత్ గురు స్వామి, భవాని దాస్ గురుస్వామి, గోల్కొండ రాజు గురు స్వామీలు పాల్గొన్నారు.



అయ్యప్ప స్వామి కి నమస్కరిస్తున్న తోకల శ్రీనివాస్ రెడ్డి



కాటేదాన్ స్పోర్ట్స్ స్టేడియంలో సమగ్ర సర్వే కంప్యూటరీకరణ ప్రక్రియను పరిశీలిస్తున్న జోనల్ కమిషనర్ వెంకన్న

## సమగ్ర సర్వే వివరాలు స్పష్టంగా నమోదు చేయాలి: జోనల్ కమిషనర్ వెంకన్న

రాజేంద్రనగర్, డిసెంబర్ 12(ప్రభాత ఉదయం) ప్రజల నుండి సేకరించిన ఇంటింటి సమగ్ర సర్వే వివరాలను స్పష్టంగా నమోదు చేయాలని జిహెచ్ఎంసి దక్షిణ మండలం జోనల్ కమిషనర్ వెంకన్న కంప్యూటర్ ఆపరేటర్లకు సూచించారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని కాటేదాన్ స్పోర్ట్స్ స్టేడియంలో ఏర్పాటుచేసిన సమగ్ర సర్వే కంప్యూటరీకరణ ప్రక్రియను డిప్యూటీ కమిషనర్ రవికుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ... తప్పులు దొర్లకుండ వివరాలు కంప్యూటర్ కరుణ చేపట్టాలని సూచించారు.



బండ్లగూడలో సమావేశమైన కురుమ సంఘం నాయకులు

## 14వ తేదీన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభం

బండ్లగూడ, డిసెంబర్ 12(ప్రభాత ఉదయం) కోకాపేట్ లో ఈనెల 14వ తేదీన దొడ్డి కొమరయ్య కురుమ ఆత్మగౌరవ భవన ప్రారంభోత్సవానికి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కురుమ కులస్తులంత పెద్ద ఎత్తున హాజరుకావాలని కార్పొరేషన్ కురుమ సంఘం అధ్యక్షుడు తాండ్ర రమేష్ కుమార్ కురుమ కోరారు. గురువారం బండ్లగూడ సంధ్యా నగర్ లో జరిగిన సంఘం సమావేశంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కోకాపేట్ లో కొత్తగా నిర్మించిన భవనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారు అన్నారు ముఖ్యమంత్రితో పాటు మంత్రులు ఇతర ప్రతినిధులు కురుమ సంఘం రాష్ట్ర జిల్లాల మండలాల నాయకులు హాజరవుతారన్నారు బండ్లగూడ కార్పొరేషన్ నుండి పెద్ద ఎత్తున ప్రారంభోత్సవానికి తరలి వెళ్దామన్నారు ప్రతి గడప నుండి కులస్తులు కార్యక్రమానికి హాజరుకావాలని కోరారు ఈ సమావేశంలో సంఘం సభ్యులు అనంతరాజు లక్ష్మణ్ మనోహర్ మల్లేష్ పి రమేష్ ఆంజనేయులు విజయ్ కృష్ణయ్య మల్లేశం సత్యనారాయణ బాబురావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం కప్ క్రీడా పోటీల్లో పాల్గొన్న రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

## సీఎం కప్ క్రీడా పోటీల్లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు టాప్

బుద్వేల్,డిసెంబరు12(ప్రభాత ఉదయం): శివరాంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సీఎం కప్ క్రీడా పోటీల్లో రాజేంద్రనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు గెలిచి టాపర్లుగా నిలిచారు. రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు యాదయ్య, శ్రీనివాస్ రావు లు పాల్గొన్నారు. సీ ఎం కప్ ను గెల్చుకున్న విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ ఎం సుగుణా రెడ్డి అభినందించారు.



గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు



గీత జయంతి వేడుకల్లో పాల్గొన్న మహిళలు

## ఘనంగా గీత జయంతి వేడుకలు

### గీతపై అందరికీ అవగాహన ఉండాలి: రఘునాథ్ రెడ్డి

శంషాబాద్, డిసెంబర్ 12( ప్రభాత ఉదయం) గీత జయంతి వేడుకలను శంషాబాద్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. హిందూ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వివేకానంద కాలనీలో గీతా జయంతి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. హిందూ వినాయక ఉత్సవ సమితి అధ్యక్షుడు దేవి రెడ్డి రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ... గీత పై ప్రతి ఒక్కరికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. గీత అనేది ప్రపంచాన్ని ఆధ్యాత్మిక మార్గంలో నడుపుతుందన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు గీత పారాయణం నిర్వహించారు. మహిళా భక్తులు బాల బాలికలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హరే రామ హరే రామ.. కృష్ణ కృష్ణ హరే హరే నినాదాలతో భజనలు చేశారు .శివనామస్మరణతో ఈ ప్రాంతం మారు మ్రోగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు గీత పుస్తకాలను అందజేశారు.



పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి - సిస్టర్ శాంతిలు



పాస్టర్ హెఫ్సీ భాస్కర్

## ఈ నెల 15న సాయంత్రం 5గంటలకు బండ్ల గూడ జాగీర్ బేతెల్ ప్రేయర్ హాల్‌లో క్రిస్మస్ క్యారెల్ సర్వీస్

బుద్వేల్,డిసెంబరు12(ప్రభాత ఉదయం): ఈనెల 15న సాయంత్రం 5 గంటలకు బండ్లగూడ జాగీర్ లో గల బేతేల్ ప్రేయర్ హాల్ లో క్రిస్మస్ క్యారేల్ సర్వీస్ నిర్వహించనున్నట్లు చర్చ్ పాస్టర్ హెఫ్సిబా భాస్కర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రత్యేక ప్రార్థనలలో పాస్టర్ బెంజిమెన్ శాస్త్రి-సిస్టర్ శాంతిలు బైబిల్ సందేశాలను అందజేస్తారన్నారు. సంఘ విశ్వాసులతోపాటు క్రైస్తవులు, యేసు ప్రభువు దీవెనలు పొందుకోవాలనుకుంటున్న వారు ఈ ప్రార్థనలో పాల్గొనాలన్నారు.

## అంతా కరెక్ట్‌గా అప్లోడ్ చేయాలి

బుద్వేల్,డిసెంబరు 12(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ సర్కిల్ లో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను అప్లోడ్ చేస్తున్నారు. కాటేదాన్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్న ఈ కార్యక్రమాన్ని గురువారం గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి వెంకన్న పరిశీలించారు. ఎలాంటి పొరపాట్లు లేకుండా సమగ్ర కుటుంబ సర్వే అంతా కరెక్ట్ గా అప్లోడ్ చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కె.రవి కుమార్, వివిధ వార్డుల ఇన్చార్జులు పాల్గొన్నారు.



సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అప్లోడ్ చేస్తున్న విధానాన్ని పరిశీలిస్తున్న గ్రేటర్ దక్షిణ మండలం జోనల్ కమిషనర్ టి వెంకన్న

## దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేశారు: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

శంషాబాద్, డిసెంబర్ 12(ఉదయం) శంషాబాద్ లోని పాఠశాలలో పని చేసి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుల ఓయసిస్ పాఠశాలలో పి ఆర్ టి యు సౌజన్యంతో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. వీడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథులు గా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ... ఉద్యోగ జీవితంలో బదిలీ సహజమని బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శంషాబాద్ మండలం లోని పాఠశాలకు ఎనలేని సేవలు చేసారని,మంచి ఫలితాలు తీసుకవచ్చారని అందరు గర్వించే మంచి దేశభక్తి, జాతీయ భావాలు కలిగిన విద్యార్థులను తయారు చేసారని అన్నారు. అనంతరం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను శాలువాలు కప్పి మూమెంట్లు ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సుష్మా మహేందర్ రెడ్డి మండల విద్యాధికారి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఉన్నారు.

# బార్ అసోసియేషన్‌కు మద్దతు తెలిపిన బీజేపీ నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం)గద్వాల జిల్లా కోర్టు సముదాయ నిర్మాణ స్థలం విషయంలో న్యాయవాదులు చేస్తున్న ఆందోళనకు భారతీ జనతా పార్టీ తమ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. ఈ మేరకు పార్టీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి గురువారం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.రఘురామిరెడ్డి, ఉపాధ్యక్షులు ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రధాన కార్యదర్శి కొండాపూర్ షఫీవుల్లాలకు తమ మద్దతు లేఖను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. గత నాలుగు రోజులుగా న్యాయవాదులు చేస్తున్న నిరసనపై పార్లమెంట్ సభ్యురాలు డికె అరుణ తమతో చర్చించారన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాల ఉన్న దృష్ట్యా డిల్లీలో ఉన్న డికె అరుణ న్యాయవాదులతో సమావేశం కాలేకపోతున్నా రన్నారు. గద్వాల న్యాయవాదలు చేస్తున్న నిరసన సమంజసమైనదిగా తమ పార్టీ భావిస్తున్నదన్నారు. అదే సమయంలో న్యాయవాదులు, కక్షిదారుల రక్షణ మరియు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఈ నిరసనకు మద్దతు ఇవ్వాలని పార్టీ నిర్ణయించిందన్నారు. ఈ పని సాధనకు గద్వాల బార్ అసోసియేషన్ చేపట్టనున్న నిరసన కార్యక్రమాలకు తమ పార్టీ మద్దతుగా నిలుస్తుందని రామచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి బలిగేరా శివారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ప్రధాన కార్యదర్శి రవి ఎగ్బోటే, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు చాకలి నరసింహులు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు దేవదాస్, ఐటి సెల్ జిల్లా కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజే ప్రధాన కార్యదర్శి తరుణ్, ఒబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుర్వ అనిల్, బీజేపీ నేతలు డిల్లీ వాల కృష్ణ, సాయి, శ్యామ్ సుందర్,పాండు, లడ్డు రాజు, నిజాంకారి మురళి ధర్ తదితరులు పాల్గొన్నారు.



బార్ అసోసియేషన్ చేస్తున్న ఆందోళనకు మద్దతు పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు



# చిరునవ్వు ఫౌండేషన్ సేవలు అభినందనీయం

## కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం) ఉన్నంతలోనే పేదలకు సేవ చేయాలనుకోవడం అభినందనీయమని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. స్థానిక మున్సిపల్ ఉద్యోగి చిరంజీవి ఏర్పాటు చేసిన చిరునవ్వు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయన తనయుడు పుట్టినరోజు సందర్భంగా గురువారం బాలాజీ నగర్ లో మహిళా శానిటేషన్ సిబ్బంది 40 మందికి చీరలు పంపిణీ కార్యక్రమానికి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ముఖ్య అతిథులుగా హాజరై చీరలను పంపిణీ చేశారు. అనంతరం చిరునవ్వు ఫౌండేషన్ లోగోను రమేష్ చేతుల మీదుగా ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాధు ప్రతాపరెడ్డి, తూము సంతోష్, శివ చౌదరి, రమణ, హరి ప్రసాద్, గోపి, తదితరులు పాల్గొన్నారు.


ఈవీఎం గోడౌన్ ను పరిశీలిస్తున్న కలెక్టర్ సంతోష్

# ఈవిఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలి: జిల్లా కలెక్టర్ సంతోష్

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రభాత ఉదయం)ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత పటిష్టంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో గల గోదాములో ఎలక్ట్రిక్ ఓటింగ్ మిషన్లు (ఈవీఎం) లు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ ను జిల్లా కలెక్టర్ సంతోష్ గురువారం సంబంధిత అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సాధారణ తనఖిలో భాగంగా కలెక్టర్ ఈ తనిఖీ నిర్వహించారు. గద్వాల జిల్లాకు సంబంధించిన ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ తో పాటు భద్రత నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ నిర్వహణకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. స్ట్రాంగ్ రూమ్ భద్రతలో భాగంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల తహసిల్దార్ మల్లికార్జున్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ కరుణాకర్, సురేష్ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# కలుషిత నీరు త్రాగి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు

## మంచినీటి పైపులైన్ లీకేజీల సమస్యలను వెంటనే పరిష్కరించాలి: బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్

కూకట్‌పల్లి, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ వివిధ కాలనీలలో ఏర్పడిన మంచినీటి పైపులైన్ లీకేజీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బిజెపి డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, కేశవరావు లతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ జలమండలి డిజిఎం నాగ ప్రియ కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ... ఆల్విన్ కాలనీ డివిజన్ లో ఈస్ట్ సాయి నగర్, వెస్ట్ సాయి నగర్, ఫేజ్ టు, ఎల్లమ్మబండ, పిజేఆర్ నగర్ కాలనీ, మహంకాళి నగర్ కాలనీలలో మంచినీటి పైపులైన్ లీకేజై మురుగునీరు చేరి మంచినీళ్లు కూడా కలుషితమవుతున్నాయి అన్నారు. ఈ కలుషితమైన నీటిని తాగి ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యలు నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు సిబ్బంది పట్టించుకోకపోవడం లేదు అన్నారు. అందుకే డీజీఎం ని కలిసి నీటి సమస్యలను పరిష్కరించాలని కొరితే సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని చెప్పారన్నారు. మంచినీటి ఎద్దడి లేకుండా అందరికీ సమృద్ధిగా అందేలా చూడాలని అన్నారు. అలాగే ప్రజలు కూడా మంచి నీటిని వృధా చేయకుండా సరిపోయాక ఆన్ ఆఫ్ వాల్స్ ఏర్పాటు చేసుకొని రోడ్ల మీదకి రాకుండా చూసుకోవాలని అన్నారు. నీళ్లను కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబిసి మోర్చా జిల్లా నాయకులు ఎత్తరి రమేష్, బిజెపి నాయకులు సురేష్, అమర్నాథ్, రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంఈఓ వెంకటేశ్వరరావు

# మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి: ఎంఈఓ వెంకటేశ్వర రావు

కేటిదొడ్డి, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం)విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎంఈఓ వెంకటేశ్వర రావు అన్నారు. గురువారం కేటిదొడ్డి కేజిబివి పాఠశాల, ఎంపీహెచ్ఎస్, ఉమిత్యాల, ఉమిత్యాల తండాలలో ఎంఈఓ అకస్మిక తనిఖీలు నిర్వహించారు. విద్యార్థుల ప్రతిభను పరిశీలించి, విద్యాబోధనపై ఉపాధ్యాయులతో మాట్లాడారు... పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎం, ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా వంట ఏజెన్సీ వారికి గ్లౌసులు, టోపీలు, మాస్కులు ఎంఈఓ తన సొంత ఖర్చులతో ఖరీదు చేసి వారికి అందజేశారు.




సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న జిల్లా బిజెపి అధ్యక్షులు రామచంద్రారెడ్డి

# సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మెకు మద్దతు తెలిపిన జిల్లా బిజెపి నాయకులు

గద్వాల జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రభాత ఉదయం)సర్వ శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగులు రెగ్యులర్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు ఉద్యోగులు గురువారం జిల్లా కేంద్రంలో రాజీవ్ మార్గ్ లో సమ్మె చేపట్టారు. ఈ సమ్మెకు మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ అదేనుసారం బిజెపి నాయకులు సంఘీబావం తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ...సమగ్ర శిక్ష అభియాన్ కాంట్రాక్టు ఉద్యోగుల డిమాండ్ లు న్యాయమైనవని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని 40% నిధులు రాష్ట్ర ప్రభుత్వం చేకూర్చే పర్మినెంట్ చేయొచ్చని అన్నారు. గత ఏడాది సమ్మె చేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు ఇప్పటి సీఎం రేవంత్ రెడ్డి దీక్ష సందర్శించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి నేటికీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సం వత్సరమైనా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని అన్నారు. సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, వారికి ప్రమాద బీమా కింద రూ.20 లక్షలు, ఆరోగ్య భీమాకు రూ.5 లక్షల, ఆరు నెలలు ప్రసూతి సెలవులు , పదవి విమాన బెనిఫిట్స్ కింద రూ.15 లక్షలు ఇవ్వాలని, తదితర డిమాండ్లను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ తరపున ప్రశ్నిస్తూనే ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటె ,జిల్లా ఉపాధ్యక్షుడు రజక నరసింహా, కెకె రెడ్డి, అసెంబ్లీ మాజీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి బలిగెర శివారెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షుడు దేవదాసు,ఐటీ సెల్ కో కన్వీనర్ చిత్తారి కిరణ్, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఢిల్లీ వాలాకృష్ణ, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్, పార్లమెంట్ కోకన్వీనర్ శ్యామ్, రాష్ట్ర ఎడ్యుకేషనల్ కన్వీనర్ తిరుమల్, బిజెపి సీనియర్ నాయకులు పాండు రెడ్డి,గాంజా సాయి, చంటి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప మహా పడిపూజలో పాల్గొన్న సీనియర్ నాయకులు జిల్లా గణేశ

**కూకట్‌పల్లి, డిసెంబర్ 12 (ప్రభాత ఉదయం) శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ ఆటో స్టాండ్ రోడ్డులో గల వెంకటరమణ గురుస్వామి 18 సంవత్సరాల కలశ పూజలో భాగంగా తన ఇంటి వద్ద పూజా కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వెంకట రమణ గురుస్వామి ఆహ్వాన మేరకు సీనియర్ నాయకులు జిల్లా గణేష్ నేత పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రుడయ్యారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.**



# పలువురు కాంగ్రెస్ నేతలను కలిసిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కొండకళ్ళ నాగేందర్ రెడ్డి


జిల్లా గ్రంధాలయ చైర్మన్ మధుసూదన్ రెడ్డిని కలిసి సన్మానించిన జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొండకల్ల నాగేందర్ రెడ్డి


చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జ్ బీమ్ భరత్ ను కలిసి సన్మానించిన నాగేందర్ రెడ్డి


ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయిను కలిసి సన్మానించిన నాగేందర్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 12(ప్రభాత ఉదయం) రంగారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా కొండకల్ల నాగేందర్ రెడ్డి రాష్ట్ర ఫిషర్మెన్ చైర్మన్ మెట్టు సాయి ,జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎల్లుగంటి మధుసూదన్ రెడ్డి ,చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీమ్ భరత్ లను మర్యాదపూర్వకలిశారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.